అక్రమ ప్రహరీగోడను తొలగించిన పంచాయతీ అధికారులు

మేడ్చల్, మార్చి 11. ప్రభాతవార్త:
మేడ్చల్ మండలపరిధి నూతనకల్‌గ్రామంలో అక్రమంగా నిర్మించిన వెంచర్ ప్రహరీగోడతోపాటు గేటును మంగళవారం అధికారులు కూల్చివేశారు. నూతన్‌కల్‌గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 653, 672, 681, 682, 663లో మంతెన ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీగోడ ఏర్పాటుచేసి గేట్లు నిర్మించారు. కాగా ఆవెంచర్ చుట్టుపక్కల ఉన్న పొలాలకు వెళ్లకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వ్యవసాయ భూములను తమకే అమ్మాలంటూ వెంచర్ నిర్వాహకులు వారికి వార్నింగ్‌లు ఇస్తున్నారు. తమ వెంచర్‌కు కాకుండా ఇతరులకు అమ్మితే రోడ్లు బంద్‌చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సర్వే నెంబర్ 697వద్ద రోడ్డునుతవ్వి తన భూమిలోకి వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పృథ్వీరాజ్ అనేవ్యక్తి గతంలో డిపిఓకు ఫిర్యాదుచేశాడు. ఈవిషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి సదరు వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీచేశారు. వెంచర్‌లో రోడ్డుకు సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీకి సమర్పించాలని అధికారులు కోరినా ఎలాంటి సమాచారం రాకపోవడంతో మండల ఎంపీవో సునీత ఆధ్వర్యంలో మంగళవారం జెసిబితో అక్రమ ప్రహరీగోడ, గేటును తొలగించారు.

మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

షాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:
మహిళాచైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌సంస్థ నూపరింటెండెంట్ రాములు అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించి, గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాలల్లో రాణిస్తున్నారన్నారు. ఆయారంగాల్లో తగినవిధంగా ప్రోత్సాహకాలు అందజేస్తే విజయంసాధించి ప్రతిభను చాటుతున్నారన్నారు. ప్రతిమహిళ చదువుకోవాలి. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఇల్లాలు చదువుకుంటే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబ నిర్మాణంలో, సమాజంలో, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు చేవెళ్ల స్వామి, వెంకటయ్య మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాండ్ అంబాసిడర్లుగా ఇందిరమ్మకమిటీ సభ్యులు

-పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మార్చి 11, ప్రభాతవార్త:
ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వడమే ఇందిరమ్మకమిటీల ప్రధానలక్ష్యమని, కమిటీ సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పరిగిపట్టణం మినీస్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఇందిరమ్మకమిటీ సమీక్షలో అన్ని విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ....తెలంగాణప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లపథకాన్ని ఇందిరమ్మకమిటీ సభ్యులద్వారానే ఎంపికచేసి మంజూరుచేస్తామన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామాల్లో పేదవారిని గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు వచ్చేట్టుగా ఎంపికచేయాలని, త్వరలో రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం అందించబోతున్నామని తెలిపారు. అర్హులయిన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని, ఇందిరమ్మ కమిటీల సభ్యులు రేషన్‌కార్డులు లేనివారికి మంజూరుచేయించే బాధ్యతతీసుకోవాలన్నారు..కమిటీసభ్యులే బ్రాండ్ అంబాసిడర్లు కావాలని, ప్రభుత్వపథకాలను ప్రజలవద్దకు తీసుకెళ్లాలని తెలిపారు. మంగళవారం పరిగిపట్టణంలో కొత్తకుంటచెరువు పునరుద్ధరణకు 29లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. 120కోట్లతో పరిగి నుండి వికారాబాద్ వరకు 4లేన్ల రోడ్డు నిర్మాణానికి, 120కోట్లతో పరిగి నుండి షాద్‌నగర్ నాలుగులేన్ల రోడ్ల రహదారి, 100కోట్లతో ఘడ్సింగాపూర్-రంగారెడ్డిపల్లి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనచేసి, త్వరితగతిన పూర్తిచేస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల సంక్షేమంకొరకు కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైనవారికి మౌలిక సదుపాయాల కల్పన, నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా, మహిళాసంఘాలను బలపరుస్తామని, ఇందిరమ్మ మహిళాశక్తిపథకం ద్వారా సబ్సిడీ క్రింద అనేకపథకాలు ప్రభుత్వం మంజూరుచేసిందని ఎమ్మెల్యే తెలిపారు. సాగునీటి కోసం కొండుర్గు, పరిగి, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులుకేటాయిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్‌కుమార్, వివిధశాఖల అధికారులు, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి చెందాలి

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 11, ప్రభాతవార్త:
మౌలిక సదుపాయాల రూపకల్పనలో షాద్‌నగర్ పట్టణం ప్రగతిచెందాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్‌శాఖ సాధారణనిధులు రూ.10లక్షలతో నూతన సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నియోజకవర్గంలోని షాద్‌నగర్, కొత్తూరు మున్సిపాలిటీలకు సరిపడా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. రోడ్లమధ్యలో గుంతలు తవ్వేవారిపై చర్యలు తీసుకునేవిధంగా నాయకులు ముందుకు రావాలని సూచించారు. ఎన్నో లక్షలు ఖర్చుచేసి రోడ్డువేయిస్తే అడ్డదిడ్డంగా మధ్యలో ఇష్టానుసారంగా తవ్వుతున్నారని, వాటిని నిరోధించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు పలువురు ప్రముఖులు, నాయకులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కాలనీకిచెందిన సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ తనస్వగృహంలో ఎమ్మెల్యేకు శంకర్‌కు తేనీటివిందును ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్‌లు నందీశ్వర్, విజయ్‌కుమార్‌రెడ్డి, స్థానికనాయకులు మున్నా, శ్రీశైలంగౌడ్, గ్రంథాలయృచైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందె మోహన్, అగ్గనూరు విశ్వం, ముబారక్ అలీఖాన్, స్థానికులు నాగిళ్ల భవానీ, టీచర్ మాణిక్యం, మల్లి కార్జునప్ప, మేస్త్రీ శ్రీను, మఠం శివకుమార్, నవీన్‌కుమార్, నడికుడ యాదగిరియాదవ్, రాజేష్, ఆర్‌ఎన్ రవీందర్, శంషీర్‌ఖాన్, నాగిళ్ల భవానీ, జమ్మద్ ఖాన్, గోద మాధవులు, మన్నె రవి, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉద్యోగభద్రత

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య


ఉద్యోగ నియామకపత్రాలను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ళ, మార్చి 11, ప్రభాతవార్త:
చేవెళ్ల నియోజవర్గంలోని నిరుద్యోగమహిళలకు ఉద్యోగభద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ ఫంక్షన్‌హాల్‌లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేకచొరవతో నిరుద్యోగమహిళల కోసం మల్టీ నేషనల్ కంపెనీ సహకారంతో మెగా జాబ్‌మేళాను జ్యోతిప్రజ్వలనంచేసి ప్రారంభించారు. జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగమహిళలకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించేందుకు తాను శాయశక్తులా పాటుపడతానన్నారు. తన నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడమే తన ధర్మమన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసీల్దార్ క్రిష్ణా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్‌కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, చేవెళ్ల సహకారంసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారసంఘం చైర్మన్ గోనేప్రతాప్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయులు షాబాద్ దర్శన్, అగిరెడ్డి,జనార్దన్‌రెడ్డి,కేసారం శ్రీనివస్,శ్రీనివాస్‌గౌడ్,ఎర్రోనికోటాల మల్లేస్,మాజీ సర్పంచ్ బీమయ్య,మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు వేయనిస్తారా? అత్మహత్య చేసుకోవాలా?

-ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం

ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న యువకుడు అంబేద్కర్

చేవెళ్ళ, మార్చి 11, ప్రభాతవార్త:
తమ భూమిలో బోరు వేయనిస్తారా? లేదా ఆత్మహత్య చేసుకోవాలా? అంటూ ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన చేవెళ్ల మండలకేంద్రంలోని కెజిఆర్‌గార్డెన్‌లో మంగళశారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం చేవెళ్లమండలం నాంచేరిగ్రామానికి చెందిన చంద్రయ్యకు నాంచెరు రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 56లో రెండు ఎకరాలభూమిని ప్రభుత్వం ప్రొసీడింగ్‌నంబర్ డి1645, 1993లో అసైన్డ్‌పట్టా ధృవపత్రాన్ని అందజేశారు.తెలంగాణప్రభుత్వం పాస్‌బుక్‌నంబర్ టి05040250052తో సర్వేనంబర్ 56 3లో రెండుఎకరాలు పట్టాదారు పాసుపుస్తకాన్ని అందజేసింది. ఇదిలా ఉండగా నాంచేరిరెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్72 2లో ఎకరంభూమిని కూడా ప్రభుత్వం అసైన్‌చేసినట్లు పట్టాదారు పాస్‌పుస్తకంలో జారీచేశారు.హరిజన్‌చంద్రయ్యకు ముగ్గురు కుమారులు రాజు, వల్లబాయి, అంబేద్కర్‌లున్నారు. పెద్దకుమారుడు రాజు పోస్టుమాన్‌గా మేడ్చల్‌లో పనిచేస్తూ అక్కడనే నివాసం ఉంటున్నాడు. వల్లబాయి వికారాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగంచేస్తూ అక్కడే జీవనంసాగిస్తున్నారు. చిన్న కుమారుడు అంబేద్కర్ నాంచేరి గ్రామంలో తండ్రి చంద్రయ్యవద్ద ఉంటూ వ్యవసాయంచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చంద్రయ్య చిన్నకుమారుడు అంబేద్కర్ ఈనెల 10వతేదీరాత్రి అసైన్డ్‌భూమిలో బోర్ మోటర్‌తో బోరువేస్తుండగా చేవెళ్ల మార్కెట్‌కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ అనుమతిలేకుండా బోర్ వేస్తున్నారని చేవెళ్లసిఐ శ్రీధర్‌భూపాల్‌కు ఫిర్యాదు చేశారు. పెంటయ్యగౌడ్ ఫిర్యాదుతో స్పందించిన శ్రీధర్‌భూపాల్ తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపి బోర్ వేయడాన్ని ఆపి బోర్ మోటర్‌ను తీసుకురావాల్సిందిగా సిబ్బందిని అదేశించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బోర్‌మోటర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వస్తుండగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అక్కడే ఉన్న చేవెళ్లమార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్ నాయకులుఆగిరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి,మదుసూదన్ గుప్తాల మధ్య బోర్‌విషయంగా మాటలయుద్ధం సాగింది. గొడవ జరుగుతూండగానే అంబేద్కర్ అనే యువకుడు తన వెంటతెచ్చుకున్న బాటిల్‌లో పెట్రోల్‌ను ఒంటిపైపోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. అక్కడే ఉన్న పోలీసులు, నాయకులు వెంటనే అంబేద్కర్‌వద్దకువెళ్లి పెట్రోల్‌బాటిల్ తీసుకుని, ఒంటిపైనగల షర్ట్‌ను తొలగించారు. దీంతోవాతావరణంలో తీవ్ర అలజడినెలకొంది.బోర్ విషయంలో ఇరువర్గాలుపట్టుబట్టడంతో ఉద్రిక్త పరిస్థితినెలకొంది. పలువురు ఈ ఆత్మహత్యాయత్నంపై సందేహాలను వ్యక్తంచేస్తున్నారు.

సదరం కార్డు కోసం యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 11, ప్రభాతవార్త:
ప్రత్యేకవైకల్య గుర్తింపు(సదరం)కార్డు కొరకు యుడిఐడిపోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం కలెక్టర్‌కార్యాలయంలోని విసి హాలునందు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాకలెక్టర్‌మాట్లాడుతూ, సదరంక్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపుకార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరం ధ్రువీకరణపత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేవిధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణపత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని,ఇప్పుడు వీటితోపాటు యుడిఐడిపోర్టల్, స్వంతమొబైల్‌ద్వారా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా మెసేజ్‌ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి(యూనిక్ డిజేబిలిటీఐడి)కార్డును పొందవచ్చనితెలిపారు. సదరంకార్డును పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, దివ్యాంగులు ఎలాంటి అపోహలకుగురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా ర్యాంపు, త్రాగునీరు, టాయిలెట్స్ అన్నిమౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకుసూచించారు.సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరావణ, డిసిహెచ్‌ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సూపరింటెండెంట్ వినోద్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

సింబియాసిస్ యూనివర్సిటీలో ఢిల్లీ విద్యార్థి మృతి

-గుండెపోటా..? మరి ఏమైనా కారణాలా?

కళాశాల హాస్టల్లో వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ గోపాలకృష్ణ

నందిగామ, మార్చి 11, ప్రభాతవార్త:
సంచలనాత్మక కథనాలకు వేదికగామారిన రంగారెడ్డిజిల్లా నందిగామమండలం మొదల్లగూడలో అంతర్జాతీయ సింబియాసిస్ విశ్వవిద్యాలయంలో మూడవ సంవత్సరం చదువుతున్న లా కళాశాల విద్యార్థి షగ్నిక్ బాసు(21) సోమవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. రాత్రిసమయంలో బాత్రూంకివెళ్ళిన విద్యార్థి ఎంతకీ బయటికిరాకపోవడంతో తోటి విద్యార్థులు వెంటిలేటర్‌లోంచి గమనించగా కిందపడి ఉన్నాడు. వెంటనే కళాశాల సిబ్బందికి సమాచారం అందించారు. తలువులు పగులగొట్టి బయటకు తీసి, చికిత్స నిమిత్తం శంషాబాద్‌లో ఓప్రైవేట్‌ఆస్పత్రికితరలించారు. అప్పటికే షగ్నిక్ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరిస్తే, అక్కడినుంచి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. మృతుడు ఢిల్లీకి చెందినవాడని, ఈసంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసుకొని సమగ్రవిచారణ జరుగుతున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

-ఎంపి డి.కె.అరుణ
-పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపి

పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపి డి.కె.అరుణ

షాద్‌నగర్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:
తెలంగాణరాష్ట్రంలో బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని మంగళవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ ప్రస్తావించారు. ఇతర రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఎస్సీ, ఎస్టీలుగా పరిగణించబడుతున్నారని, తెలుగురాష్ట్రాల్లో మాత్రం వారిని వెనుకబడిన తరగతుల వారిగానే పరిగణిస్తున్నారని ఆమె సభాదృష్టికి తీసుకెళ్లారు. వేటే ప్రధానవృత్తిగా జీవించే బోయ వాల్మీకిలకు నేడు ఎలాంటి కులవృత్తి లేదని తెలంగాణలో 5లక్షలకుపైగా బోయ వాల్మీకులుంటే అందులో మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోనే అత్యధికశాతం బోయ వాల్మీకులున్నారని స్పీకర్‌కు వివరించారు. రామాయణం రచించిన వాల్మీకి వారసులైన బోయ వాల్మీకిలను నవభారత నిర్మాణంలో సాధికారత, సమానత్వం సాధించేలా గిరిజనశాఖమంత్రివర్యులు చొరవతీసుకుని,వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆమె కోరారు. పార్లమెంట్‌లో బోయ వాల్మీకుల గురించి ప్రస్తావించిన ఎంపీకి స్థానిక బోయ వాల్మీకులు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

పోగొట్టుకున్న 9ఫోన్‌లు అప్పగింత

బాధితులకు ఫోన్‌లను అందజేస్తున్న ఎస్ఐ అనిత

ధారూరు, మార్చి 11, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు తమ సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదుచేసి ఫోన్‌నుగుర్తించి బాధితులకు ఎస్ఐ అనిత అప్పగించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా ఫోన్‌పోగొట్టుకున్నా, దొంగతనానికిగురైనా ఆఫోన్‌వివరాలను సిఈఐఆర్‌లో నమోదుచేయాలన్నారు. ఆమెతోపాటు ఎఎస్ఐ రాఘవేందర్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

-24టన్నుల పిడిఎస్ బియ్యం, లారీ స్వాధీనం
-7మంది నిందితుల అరెస్ట్
-పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు

రేషన్‌బియ్యంను తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకుని సీజ్ చేసిన పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, సిఐ శ్రీనాథ్, ఎస్ఐల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త:
రేషన్‌బియ్యాన్ని అక్రమంగాతరలించిన కేసులో ఏడుమందిని అరెస్ట్ చేసినట్లు, 24టన్నుల పిడిఎస్ బియ్యంను, ఆ లారీని సీజ్‌చేసినట్లు పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు తెలిపారు. అయితే ఈనెల 9వ తేదీన ఉదయం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓఆర్‌ఆర్‌వద్ద పట్టుకున్న అక్రమ రేషన్‌బియ్యాన్ని, లారీని పోలీసులు స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. మంగళవారం శామీర్‌పేటపోలీస్‌స్టేషన్‌లో అక్రమరేషన్‌బియ్యం తరలింపు, నిందితుల అరెస్ట్, బియ్యం, లారీ సీజ్ వివరాలను ఎసిపి కె.రాములు వెల్లడించారు. ఈసందర్భంగా పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు పేర్కొంటూ ఈనెల 9వతేదీన శామీర్‌పేట ఓఆర్‌ఆర్2 వద్ద శామీర్‌పేట పోలీసులు తనిఖీలు చేస్తుండగా అశోక్‌లేలాండ్‌లారీలో 24టన్నులరేషన్‌బియ్యం(పిడిఎస్) తరలిస్తున్నట్లు గుర్తించినట్లు వెంటనే ఆ బియ్యం, లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఈరేషన్‌బియ్యం పిడిఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం)ను లారీలో తరలిస్తున్న కేసులో ఏడుమందిని అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. ఈకేసుకు సంబంధించి లారీ యజమాని బాలిబా మహేంద్ర ఆదేశాల మేరకు ఈనెల 9వతేదీన తెల్లవారుఝాము 3గంటల సమయంలో అశోక్‌లేలాండ్(ఎపి23యు5899)గల లారీలో ఎం. శశికుమార్, మమ్మద్ మజార్ రామాయంపేట నుంచి ఆటోనగర్ ఎల్‌బినగర్‌కువెళ్లి మమ్మద్ మజార్‌వద్ద 24టన్నుల (180బస్తాలు) పిడిఎస్ రేషన్‌బియ్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈబియ్యాన్ని నిందితులు సాయికుమార్(లేబర్), అశోక్ (లేబర్)ల సహాయంతో లారీలో లోడ్‌చేసినట్లు తెలిపారు. ఆ తరువాత ఉదయం 7గంటల సమయంలో నిందితులు ఎం. శశికుమార్, మమ్మద్ మజార్‌లు ఆటోనగర్, ఎల్‌బినగర్‌నుంచి సిద్ధిపేట్‌కు పిడిఎస్ బియ్యాన్ని డెలివరీ చేయటానికి బియ్యంతో లారీలో బయలుదేరారని అన్నారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓఆర్‌ఆర్ సర్కిల్-2వరకు రాగానే ఉదయం 8.30గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆ లారీని పోలీసులు ఆపి తనిఖీచేయగా ఆలారీలో 24టన్నుల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి లారీని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని శామీర్‌పేట పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో 7గురు నిందితులు ముద్రకోల శశికుమార్(31)రిసీవర్, మమ్మద్ మజార్ (49) సప్లయర్, బలిజ మహేందర్ (46) లారీ ఓనర్, షేక్ సర్దార్ (44) డ్రైవర్, నారం చంద్రం (50) క్లీనర్, సామల సాయికుమార్ (26) లేబర్, గంజి అశోక్ (46) లేబర్‌లు. వీరు అందరు సిద్ధిపేట్, మెదక్ జిల్లాలకు చెందిన వారని తెలిపారు. ఈ పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న కేసు సిపి పర్యవేక్షణలో మేడ్చల్ డిసిపి ఎన్.కోటిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు, శామీర్‌పేట సిఐ ఎస్.శ్రీనాథ్, ఎస్ఐ కె.హారిక, ఎస్ఐ దశరథ, కానిస్టేబుల్ సూర్యనారాయణలను అభినందిస్తూ రివార్డులు ప్రకటించి ప్రశంసించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొకరికి తీవ్రగాయాలు

హోటల్‌లో చాయ్ త్రాగటానికి రోడ్డు దాటుతుండగా ఢీకొన్న ఆక్టివా స్కూటీ

శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త:
తుర్కపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలు అయినట్లు తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది.

తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్‌రెడ్డి కథనంప్రకారం, తుర్కపల్లిగ్రామానికి చెందిన బూస బాలయ్య(60) మంగళ వారం ఉదయం 6గంటలసమయంలో తుర్కపల్లి హోటల్‌లో టీత్రాగటానికి రోడ్డు (రాజీవ్‌రహదారి) దాటుతుండగా హైదరాబాద్ నుంచి సిద్ధిపేట్ వైపున నుంచి అతివేగంగా అజాగ్రత్తగా ఓ యువకుడు ఆక్టీవా స్కూటీపై వెళ్తూ రోడ్డు దాటుతున్న వ్యక్తి బాలయ్యను ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో బాలయ్యకు తలకు తీవ్రగాయ

నారాయణ పాఠశాలలో అద్భుతంగా అకడమిక్ ఫేస్ట్

అకడమిక్ ఫేస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పేట్ బషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త

నారాయణ పాఠశాలలో సికింద్రాబాద్ జోన్ పురుషోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో సుచిత్ర బ్రాంచ్ ప్రిన్సిపాల్ హేమలత అత్యద్భుతంగా మంగళవారం అకడమిక్ ఫేర్ నిర్వహించారు. విద్యార్థులతో ఉన్న ప్రతిభనైపుణ్యాన్ని వెలికితీసే దిశగా అకడమిక్ ఫేర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ అకడమిక్ ఫేర్‌లో విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయినా రామ మందిరం, జానపద కళలు, సైన్స్ లైవ్ ప్రాజెక్టులు, సుప్రీంకోర్టు వంటి 168 ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయని తెలిపారు. సుచిత్ర నారాయణ పాఠశాలలో అద్భుతంగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కో ఆర్డినేటర్స్ కిరణ్, దీప్తి, అంబికా, పాఠశాల డీన్ సాయి ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతిభ, యశోద, ఎ.ం చంద్రశేఖర్, పి.ఇ.టి శేఖర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

విద్యార్థులు పరిశోధనాత్మకను పుణికిపుచ్చుకోవాలి

కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త

విద్యా విజ్ఞాన రంగాలలో దేశం అగ్రగామిగా ఉండాలంటే విద్యార్థులు పరిశోధనాత్మకను పుణికిపుచ్చుకోవాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ సుబ్బారావు సూచాంచారు. చింతల్ త్రివేణి కిడ్స్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ 'అస్క్ మై ప్రాజెక్ట్' ప్రాజెక్టును ఆయన త్రివేణి సంస్థల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుతలో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రానున్న భావిభారత భవిష్యత్ శాస్త్ర, సాంకేతిక రంగాల పరిశోధనలపైనే ఉంటుందన్నారు. కిడ్స్ ప్రిన్సిపల్ నళిని మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాజెక్టులతో ఉత్సాహంగా పాల్గొనటం ద్వారా వారితో దాగివున్న నైపుణ్యత వెలికితీస్తారని తెలిపారు. బాల్యం నుండే విద్యార్థుల మానసిక, శారీరక స్థితిగతులకు అనుగుణంగా పరిశోధనాత్మకతను నాటాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల ఎదుగుదలపై నిర్దుష్ట అవగాహనకు రావడంద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మక అభివృద్ధి చేసేఅవకాశాలు మెండుగా వుంటాయన్నారు. క్రీడలతో పాటు పరిశోధనాత్మకతకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో అంతస్థాయిలో సాంకేతిక పెంపొందించుకునే అవకాశం వుంటుందన్నారు. ఈ సందర్భంగా త్రివేణీ విద్యాసంస్థల హైస్కూల్ ప్రిన్సిపల్ శివకీర్తన, జోనల్ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-కూన శ్రీశైలం గౌడ్

కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నియోజకవర్గ ప్రజలు

పేట్ బషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త

ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోసం శ్రమించినటువంటి వ్యక్తి రామ్ రాజయ్య

కార్మిక నేత రామ్ రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిఎన్ఆర్‌కే రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్మిక నేత రామ్ రాజయ్య సంస్మరణ సభ మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం బిఎన్ఆర్‌కే రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని కార్మికుల కోసం నిరంతరం శ్రమించినటువంటి వ్యక్తి రామరాజు అని ఆయన అన్నారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు కోటంరాజు, ఉప్పు తాటికొండ, మధు వేములకొండ, సంపత్ పిల్లి, హరిచంద్ర పడాల, రామన్న వాతల, యాదగిరి సిలివేరి, రాజేందర్, పేపర్ శ్రీనివాస్, వెంకటరమణ, ఈశ్వర చారి, సూర వెంకటయ్య, అంజయ్య, అనిల్ పాల్గొనగా కళాకారుడు స్వామి పాటలు ఆకట్టుకున్నాయి.

లలిత్ తులసిరామ్‌ని కలిసిన జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ

అత్తాపూర్ మార్చి11, ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు లలిత్ తులసిరామ్‌ని నూతనంగా రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయనని కలిసిన వారిలో వ్యవస్థాప అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్, పంబాల రాజు, గొడుగు సంజీవ, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, తదితరులు ఉన్నారు.

ఆలయంలో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-జీడిమెట్ల డిటెక్టివ్ సర్కిల్ఇన్‌స్పెక్టర్ కనకయ్యకు డిసిపి అభినందన

-గంజా,మత్తుపదార్థాల మత్తులో ఇద్దరు దుండగుల ఘాతకం

-హిందు సంఘాల ఆందోళనలతో గాంధీనగర్‌లో ఉద్రిక్తత

సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేష్‌కుమార్, బాలానగర్ ఎసిపి హానుమంతరావు, సర్కిల్ఇన్‌స్పెక్టర్లు కనకయ్య, గడ్డం మల్లేశ్

కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త

ఇద్దరు దుండగులు తాగిన మత్తులో చేసిన దురాఘతం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సిసి కెమెరాల సహకారంతో సుమారు 10 టీమ్‌లుగా ఏర్పడి చోరీకిపాల్పడిన నిందితులను కేవలం 12 గంటలలోపే అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ తెలిపిన ప్రకారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ పారిశ్రామికవాడలో గల శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఇద్దరు గుర్తుతెలియని నిందితులు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఆలయంలో చెప్పులతో ప్రవేశించి శివలింగంపై కాల్లుమోపి శఠగోపం, నాగపడిగ, విగ్రహం, కలశాలను దొంగిలించి పారిపోయారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు సిసి కెమెరాలద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు వారినిపట్టుకునేందుకు మొత్తం 10టీములుగా ఏర్పడి గాలింపుచేపట్టారు. దీనితో వారిని కేవలం 12గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకునేందుకు జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్ఇన్‌స్పెక్టర్ కనకయ్యతోపాటు ఎస్ఓటి బృందం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్ఇన్‌స్పెక్టర్ కనకయ్యతో పాటు ఇందులో భాగస్వాములైన స్పెషల్ ఆపరేషన్ టీమ్, టిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, జీడిమెట్ల పోలీసు బృందాలను బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ అభినందించారు. సమావేశంలో బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హానుమంతరావు, జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్ఇన్‌స్పెక్టర్ కనకయ్య, డిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎస్ఓటి పోలీసు విభాగం అధికారులు, పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో హిందూసంఘాల ఆందోళనతో తీవ్ర ఉద్రిక్త

గాంధీనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఘటన తెలుసుకున్న హిందూ సంఘాలు యువకులు పెద్దఎత్తున గాంధీనగర్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. వివిధ సంఘాల నేతలు, భారతీయ జనతాపార్టీ నేతలు ఆందోళనలో పాల్గొని పెద్దఎత్తున నినాదాలు చేయడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు భారీఎత్తున సంఘటన స్థలంలో మోహరించి ఆందోళనకారులను ఎప్పటికప్పుడు వాహనాలతో తరలించారు. శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ చోరీ, శివలింగంపై కాళ్లుమోపి అవమారించిన తమదురహంకార శక్తులపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్‌చేశారు. చింతల్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ రాజా సదానంద్ మాట్లాడుతూ జీడిమెట్ల పోలీసులు సకాలంలో స్పందించి దోపిడికి పాల్పడిన వారిని 12 గంటలలోపే అదుపులోకి తీసుకోవడం అభినందనీయమన్నారు. అయితే శివలింగంపై చెప్పులతో కాళ్లుమోపి అవమానించిన నిందితలకు కఠినశిక్షపడేవిధంగా తగుసెక్షన్లపై కేసులు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్, ఎం.ఎస్. శ్రీనివాస్(వాసు), వడ్డేపల్లి రాజశ్వర్‌రావు, కొట్టే రాజా సదానంద్, రంగా శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, పులి బలరాం, నల్ల జైశంకర్‌గౌడ్, గరిగె శేఖర్, హానుమాన్ జీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు ఆకుల సతీష్, తదితరులను జీడిమెట్లపోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గ్రూప్1లో అక్రమాలు జరిగాయి.. సమగ్ర విచారణ జరిపించండి

-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:

గ్రూప్1లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు అభ్యర్థులకు న్యాయం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రూప్ 1 నిర్వహణలో జరిగిన తప్పిదాల వల్ల బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాల వెనుక ముఖ్యమంత్రి కుటుంబికుల హస్తం ఉందన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఓకోచింగ్ సెంటర్ నిర్వాహాకుడు ఈ తతంగాన్ని నడిపినట్లు అనుమానాలు ఉన్నాయని అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ జరిపించాలన్నారు. ప్రజాపాలన అందిస్తామని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని సీఎంకు చిత్తశుద్ధి ఉంటే వాల్యుయేషన్ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్1 మొదటి వంద ర్యాంకర్ల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పాలడుగు శ్రీనివాస్, నగిరి ప్రవీణ్ కుమార్, ఎర్ర శ్రీహరి గౌడ్ , భిక్షపతి గౌడ్ , దాసరి మూర్తి, అన్నగౌడ్ నారా గౌడ్ , ఉప్పునూరి రాజా గౌడ్ , పవర్ కపిల్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్ తదితరులు

రాష్ట్రంలో పికిల్ బాల్ ఆటను ప్రోత్సహిస్తాం

-హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు

హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పికిల్ బాల్ క్రీడను తెలంగాణ వ్యాప్తంగా అందరికీ చేరువ చేసి ఆటను ప్రోత్సహిస్తామని హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు అన్నారు. ఈ ఆటలో ప్రతిభావంతులను గుర్తించి వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తామని చెప్పారు. సోమవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ సమీపంలో పాడిల్ వెవ్ అనే సంస్థకు చెందిన పికిల్ బాల్, బాక్స్ క్రికెట్, సాకర్ కోర్టులను శ్రీనివాస్ బాబు ప్రారంభించారు. అమెరికా లాంటి దేశాల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన పికిల్ బాల్ క్రీడను హైదరాబాద్ వాసులకు చేరువ చేసేలా కోర్టులు ఏర్పాటు చేసిన నిర్వాహకులు సుమిరన్, సత్యదీప్‌ను అభినందించారు. ఈ ఆటకు రాష్ట్రం అంతటా గుర్తింపు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్‌బాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి పికిల్ బాల్ రాకెట్‌ను బహూకరించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి శ్రీధర్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి అజయ్ కందుల పాల్గొన్నారు.

పికిల్‌బాల్ కోర్టును ప్రారంభిస్తున్న దుద్దిళ్ల శ్రీనివాస్‌బాబు, సమిరన్, సత్యదీప్ తదితరులు

ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న యువకుడు, ఇద్దరు మైనర్ల అరెస్టు

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త : ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడు, ఇద్దరు మైనర్లను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... నిజాంపేట్ పరిధిలోని బండారి లేఅవుట్‌లో నివాసం ఉండే హిమాన్షు(20), అదే కాలనీకి చెందిన ఇద్దరు మైనర్ బాలురు స్నేహితులు. వీరు జల్సాలకు అవసరమైన డబ్బు కోసం ద్విచ క్రవాహనాలు చోరీ చేయడం ప్రారంభించారు. ఇదే క్రమంలో మియాపూర్ పరిధిలోని మాధవనగర్‌లో ఈనెల 7వ తేదీన నర్సింహగౌడ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనం చోరీ చేశారు. ఈ పిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు సిసి కెమెరాల ఆధారంగా హిమాన్షును అదుపులోకి తీసుకొని విచారించగా, మరో ఇద్దరు మైనర్లతో కలిసి ద్విచక్రవాహనం చోరీ చేసినట్లు అంగీకరించాడు. విచారణలో గతంలో ఆర్‌సిపురం, కూకట్‌పల్లి, బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో సైతం వాహనాల చోరీకి పాల్పడినట్లు తెలిసింది. దీంతో ఇద్దరు మైనర్లను సైతం అదుపులోకి తీసుకున్న మియాపూర్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించారు. వీరివద్ద నుంచి 6 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

అంగూరు బాయ్‌పై 30 కేసులు నమోదు

బేగంబజార్, మార్చి 11 ప్రభాతవార్త:

గంజాయి కేసుల్లో ఎన్నిమార్లు అరెస్ట్ చేసిన బెయిల్‌పై వచ్చి గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న అంగూర్ భాయ్‌పై పిడి యాక్టు నమోదు చేశారు. ప్రస్తుతం చంచల్గూడ జైల్‌లో ఉన్నఅంగూర్ భాయ్‌పై పిడి యాక్టు జి.ఓను అందించిన దూల్‌పేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు జైల్ అధికారులకుజిఓ అందించారు. తెలంగాణలోని దూల్‌పేట్‌లో స్థిరపడి గంజాయి డాన్‌గా ఎదిగిన అంగూర్ బాయ్‌పై ఎక్సైజ్ శాఖసిఫారసు మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి (ఐఎఎస్), అంగూరుపై మంగళవారం పిడియాక్ట్‌ఆదేశాలను జారీ చేశారు. అంగూరు బాయ్‌తోపాటు కుటుంబసభ్యులు మొత్తంగా గంజాయి వ్యాపారంలో మునిగితేలిన ఈ కుటుంబంపై ఎన్నిమార్లు కేసులు పెట్టినా తిరగి బెయిల్‌పై వచ్చి గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తూఉండడంతో ఇలాంటి క్రిమినల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.కమల్‌హాసన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి, దూల్‌పేట్ ఎస్.టి.ఎఫ్.ఏ. టిమ్‌అధికారి అంజిరెడ్డి ప్రతిపాదించిన పిడియాక్టు ప్రతిపాదనలకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అంగూరు బాయ్‌పై 30 కేసులకు పైగా ఉన్నప్పటికి, గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు ఉన్నాయి. 20 ఎక్సైజ్ పోలీసు స్టేషన్లో, మరో 10 సివిల్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు తెలిపారు. గంజాయి అమ్మకందారులపై కఠినంగా అణిచివేస్తామన్నారు.

న్యాయవ్యవస్థలో పని ఒత్తిడి పెరిగింది

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

న్యాయవ్యవస్థలో కూడా పని వత్తిడి పెరిగిందని, కోర్టు బెంచి నుంచి కింది దిగిన తర్వాత కూడా తమకు రెండింతలు పని ఉంటుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. కమలాకర చారిటబుల్ ట్రస్ట్, లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావవేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్, క్లబ్ అధ్యక్షురాలు కె.లలితా పరమేశ్వరి, కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎస్.అనంతలక్ష్మి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రమణీ రామాయణం' పేరుతో ఆధ్యాత్మిక సాహిత్య రూపకం పాత్రలు, పాత్రదారులు అద్భుతంగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

మధ్యతరగతి కుటుంబాలకు విద్య అవకాశాలు కల్పించడం విశేషం

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

మధ్యతరగతి విద్యావకాశాలను కల్పించాలనే సంకల్పంతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం మంచి సంప్రదాయమని లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ అధ్యక్షురాలు పేరి విజయలక్ష్మి, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వమే అన్ని పనులు చేయలేదని, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉన్నటువంటి చిన్న చిన్న స్కూల్లు, వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యాభివృద్ధికి సహకరించాలన్నారు. మంగళవారం హాయ్ మోంట్ నేషనల్ హై స్కూల్ వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించి ప్రసంగించి వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలలో గెలుపొందిన వారికి బంగారు పతకాలు, సర్టిఫికెట్స్ అందించే సభ జరిగింది. ప్రైవేట్ విద్యాలయాలకు తోడ్పాటును కొన్ని సంవత్సరాల నుంచి మధ్యతరగతి కుటుంబీకులలో పవర్ టి లైన్ లో ఉండేటువంటి కుటుంబంలో ఉండే విద్యార్థి విద్యార్థినులందరికీ చేయూతనిస్తున్నారన్నారు. కాగా విద్యార్థులకు అందించే సర్టిఫికేట్స్, బంగారు పతకాలన్నీ పేరి విజయలక్ష్మి స్పాన్సర్ చేయడం విశేషం. కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ వివిధ పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థి విద్యార్థులు అందరిని కూడా అభినందించారు. కార్యక్రమంలో జానీ మియా, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

బహుమతులు అందిస్తున్న లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ అధ్యక్షురాలు పేరి విజయలక్ష్మి తదితరులు

తై బజార్ వేలం పాట..

కొంపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ వేలంపాట మున్సిపల్ కమీషనర్ ఎన్. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురు పాటదారులు పాల్గొనడం జరిగింది. అత్యధిక పాటదారుగా ఎ.గోపాల్‌రెడ్డి రూ.15,10,000లకు పాడి తైబజార్ వేలం దక్కించుకున్నారు.

ప్రజావాణిలో అచ్చయ్యనగర్ వాసుల ఫిర్యాదు

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: రాంనగర్ డివిజన్‌లోని ఆజామాబాద్, అచ్చయ్యనగర్‌లో ఇంటి స్థలం యజమాని కాంతారావు అనే వ్యక్తి జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని, ఈ ఇంటి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని అయ్యనగర్ వాసులు వి.సుదర్శన్, డాక్టర్ కృష్ణమూర్తిలు మంగళవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సెట్‌బ్యాక్ జరగకుండా రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని, దీని వల్ల బస్తీలోని ఫైరింజన్, ఇతర వాహనాలు రాలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రోడ్డుపై గల టెలిఫోన్ స్తంభాన్ని ఆక్రమించి నిర్మాణ పనులు చేపడుతున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే కూల్చివేస్తామని ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త

గుంటూరు పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. 1964-75మధ్య చదివిన విద్యార్థులు చాలా మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యం పాత విద్యార్థులందరూ మళ్ళి కలవడంతోపాటు స్కూల్ మూలస్తంభాలుగా నిలిచిన ఉపాధ్యాయులందరిని పక్షాన కార్యక్రమానికి వచ్చిన రాఘవేంద్రరావు, స్వరాజ్య లక్ష్మికి విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశం జరగడానికి ముఖ్యకారకులు రఘుకుమార్, పతంజలి, నరహరిరావు, సంధ్యశ్రీ, వరలక్ష్మీ, అపర్ణలకు ధన్యవాదాలు తెలియజేశారు.

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్

చార్మినార్, మార్చి 11 ప్రభాతవార్త :

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ముగ్గురు మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదల పెన్నిదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్

నియామకాలను నిలిపివేయాలి

నిహార దీక్షలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవాబుపేట మార్చి 11,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించేవరకుప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మండల తహశీల్దార్ కార్యలయం ముందు రెండు రోజులుగారిలే నిరహార దీక్షను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్టాడులూ ఇప్పటికే మాదిగలు అనుబంధకులాలకుతీరని అన్యాయం జరిగిందని ప్రభుత్వానికి అన్ని తెలిసి కూడా మరోసారి అన్యాయం చేయడం విద్రోహ చర్యగా మాదిగలు, మాదిగ అనుబంధకులాలుభావిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.వర్గీకరణ చేయడంలో దేశంలోనేమొదటిస్థానంలో రాష్ట్రం ఉంటుందని నమ్మబలికిన ప్రభుత్వంవిద్రోహ చర్యకు పూనుకోవడం విచారకరవిషయమని అన్నారు. పూర్తిస్థాయిలో న్యాబద్ధంగా మాదిగలకు, అను బంధకులాలవాటను పంచి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి నియామకాలు చేపట్టాలనివారు ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నంమాదిగ,రాంచంద్రయ్యమాదిగ, రవిమాదిగ, కృష్ణమాదిగ,సుధాకర్ మాదిగ, బద్రిమాదిగ, అంజయ్య మాదిగ, నర్సింహులుమాదిగ,పాల్గొ న్నారు.

కళ్యాణం .. కమనీయం..

స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

పరిగి మార్చి11 ప్రభాతవార్త: పరిగి పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు.మంగళవారం స్వామివారికళ్యాణ మహోత్సవంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఉమారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణ మహోత్స వంక మనీయంగా సాగింది.వేద పారాయణం, స్వామివారికి అభిషేకం, శ్రీ లక్ష్మి, వెంకటేశ్వర హోమం,అంజనేయ,నాగ, ధ్వజహోమాలు, మహా పూర్ణాహుతి కార్య క్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు.. సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని శోభా యమానంగా జరుపుకున్నారు.

పరిగిని రెవెన్యూ డివిజన్ చేయాలి

పరిగి మార్చి 11 ప్రభాతవార్త : పరిగి ప్రాంతాన్ని లో నూతన రెవెన్యూ డివిజన్ చేయాలని, నూతన మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని టి జేఏసీ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పరిగిలో నిర్వహించారు.టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అధ్యక్షతన, నియోజకవర్గంలోని పలు గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం త్వరితగతిన పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, పరిపాలనా సౌలభ్యం కోసం నూతన మండలాల ఏర్పాటు చేయాలని,పూడూరు మండలంలో కంకల్, చౌడపూర్ మండలంలో మరికల్, దోమమండలంలో దాదాపూర్దిర్స ంపల్లి మండలాన్ని, గండ్వీడ్ మండలంలో వెన్నచెడ్ గ్రామాలను ప్రజా భిప్రాయ సేకరణ మేరకు నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు...తెలంగాణ ప్రభుత్వం పరిగిని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతోపాటు నియోజకవర్గంలోని, నూతన మండలాల ననూతన గ్రామపంచాయతీలను ప్రజాభిప్రాయ సేకరణ మేరకు ఏర్పాటు చేయాలని కోరారు. జేఏసీ,ప్రజా సంఘాల నాయకులు గోపాల్ రెడ్డి, గోవిందర్‌నాయక్,భాను ప్రకాష్, నర్సిములు, వెంకట్రాములు, రవీందర్, ఉప్పరి కృష్ణయ్య, మంగలి నారాయణ, రమేష్, ఏ కృష్ణయ్య, ఎం వెంకటేష్, ఎమ్ రమేష్, వి పాండు, బి నర్సింలు, సిసత్యయ్య, పి మల్లేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్టీ కమీషన్ సభ్యుడికి ఘన స్వాగతం

ఎస్టీ కమీషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఆచారి

ఆమనగల్లు, మార్చ్11, ప్రభాతవార్త: జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్‌కు ఆమనగల్లు పట్టణంలో ఘన స్వాగతం లభించింది. జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సారథ్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు హుస్సేన్‌నాయక్‌కు స్వాగతం పలికారు.పట్టణసమీపంలోని బీజేపీ కార్యాలయంలో హుస్సేన్ నాయక్‌నుటి.ఆచారిశాలువాతో సత్కరించారు.అనంతరంపలుగిరిజన సంఘాల నాయకులు హుస్సేన్ నాయక్‌తో కలిసి వారు ప్రధానంగా ఎదుర్కొంటున్నసమస్యలనువివరించి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో గిరి జనులు అధిక సంఖ్యలో నివాసం ఉంటున్నట్లు ఆచారి కమీషన్ సభ్యుడికి వివరించారు. ఉపాధి, జీవనాధారంపై ఇతర ప్రాంతాలకు వారు వలసలు వెళుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కులకు భంగంకల్గకుండాకమీషన్‌చర్యలుఉండాలనిఆచారిఆకాంక్షిం చారు. మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్‌నాయక్, బిజేపీ పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, చెక్కాల లక్ష్మణ్, రవిరాథోడ్, ఆనంద్, బాలు, నరేందర్‌రాథోడ్, భాస్కర్, జయరాంనాయక్,శ్రీనివాసులు ఉన్నారు.

జర్నలిస్టు హమీద్‌కు సన్మానం

ఆమనగల్లు, మార్చ్11, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు షేక్ హమీద్‌కు ఘన సన్మానం లభించింది. మంగళవారం ప్రగతి రిసార్టులో జరిగిన టీయుడబ్లూజే ఐజేయూ జిల్లా మహాసభలసంధర్భంగా25ఏళ్ళవసంతాలు పూర్తి చేసుకున్న జర్న లిస్టులను సన్మానించారు. అందులో భాగంగానే టియూడబ్లూజే ఐజేయూ సీనియర్ ప్రతినిధులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్షుడు విరహాత్ అలీ, జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ పేపర్ శీనన్న సమక్షంలో షేక్ హమీద్‌ను శాలువా, జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.

రైతు సంక్షేమానికే రైతు 'నేస్తం'

-జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మార్చి 11, ప్రభాతవార్త: రైతు సమస్యల సత్వర పరిష్కారం కోసమేరాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నదని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మొహన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోనీ రైతు వేదికలో ప్రభుత్వం ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆ శాఖ ఏడీఏ శంకర్ నాయక్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమ నిర్వహణ కై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదికలలో 97 కోట్లతో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటుచేయుటకు నిర్ణయించిందని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికై రైతులను, వ్యవసాయ శాస్త్రవేత్తలను అనుసంధానం చేస్తూ వినూత్నంగా రైతునేస్తం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. అనంతరం రైతు వేదికలో రైతులతో కలిసి విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రధానంగా ఈ కాన్ఫరెన్స్‌లో అగ్రికల్చర్ రిసోర్స్ ఇనిస్ట్యూట్ శాస్త్రవేత్త దామోదర్‌రాజు వేసవి లో వరి పొలంలో నీటి ఎద్దడి తట్టుకోవడంలో గల మెలకువలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తులసి, విస్తరణాధికారులు స్వాతి, శైలజ, పవన్, జగదీష్, వసీం ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రం లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వ నిభందనల మేరకే రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని ఆయన యాజమానులను హెచ్చరించారు.

బొంరాస్‌పేట్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి

ఎఫ్ఎల్ఎన్‌పై ఆన్‌లైన్ శాంపిల్ సర్వే

-అభ్యాసన సామర్థ్యాలపై అధ్యయనం

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న స్టేట్ ఇన్వెస్టిగేటర్ మమత

కొడంగల్,మార్చి11 ప్రభాతవార్త:విద్యారంగంతో పాటు అన్ని వయవస్థలపై తీవ్ర ప్రభావం చూపిన కరోనా అనంతరం మొదటి బ్యాచ్‌గా పరగణించే రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్‌సీఈఆర్‌టీ చేపట్టిన అధ్యనం జిల్లాలో సోవారం ప్రారంభమైంది.జిల్లాలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుంది.ప్రాథమిక విద్యలోనే విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి లోపాలను అధిగమించేలా ప్రణాళికల రూపకల్పనకు ఈ సర్వే వేదిక కానుంది.ఇప్పటికే అములలో ఉన్న తొలిమెట్టులో భాగంగా ఈ సర్వే కొనసాగనుంది.అయితే సర్వే కోసం ఎన్‌సీఈఆర్‌టీ ప్రతి జిల్లాలో 50 పాఠశాలలను ఎంపిక చేసింది.ప్రతి జిల్లాలో 50 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌ను అందుకు నియమించింది.ఈనెల10,11,12 తేదిల్లో సర్వే ఒనసాగనుంది.ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ రెండోతరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. మీడియం ఆధారంగా తెలుగు,ఆంగ్లం పుస్తకం చదవడం, రాయడం,అక్షరాలు,అ ంకెల గుర్తింపు,అవగాహన తదితర సామర్థ్యాలను అంచనా వేస్తారు.ప్రతి పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థు లను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారు.

అంతకు తక్కువగా విద్యార్థులు ఉంటే సర్వేఆధారంగా ప్రశ్నిస్తారు.సర్వేను జిల్లా విద్యాశాఖ పర్యవేక్షిస్తుంది. సోమవారం తెలుగు సామర్థ్యాల పరిశీలన పూర్తి ఆగా 11న ఆంగ్లం,12న గణితం సర్వే కొనసాగనుంది.అందులో భాగంగా జిల్లా విద్యాధికరి ఆదేశాల ప్రకారం ప్రాథమిక పాఠశాల హుస్సేన్‌పూర్ ఎఫ్ఎల్ఎఙ్ స్టేట్ టీమ్ పరిశీలకులు జైన్ డైట్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ మమత మంగళవారం పాఠశాల సందర్శించారు.

ఆధ్యాత్మికతోనే మానసిక శాంతి

సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ

ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

కొత్తూర్,మార్చి11,ప్రభాతవార్త: భక్తిభావంతో జీవితం ఆనందమయం ఆధ్యాత్మిక సమాజానికి మార్గదర్శకమని సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో 5వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకుని ఆయన సూచించారు. ఆధ్యాత్మికచింతన మనకు మానసిక ప్రశాంతత అందిస్తుందని, ఆధ్యాత్మికత మన జీవితాలో సానుకూల మార్పులకు దారితీస్తుందన్నారు. గ్రామస్తుల ఆలయ వార్షికోత్సవాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతోనిర్వహించారనని,ఇలాంటికార్యక్రమాలు సమాజంలో ఆధ్యాతి ్మకతను పెంపొందిస్తాయన్నారు.ఈసందర్భంగా గ్రామపెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నాయకులు గోపాల్‌నాయక్, శ్రీరాములుయాదవ్ ఉన్నారు.

రహదారిపై ప్రమాదకరంగా గోతులు

పరిగిరూరల్, మార్చి 11, ప్రభాతవార్తః పరిగి మండల పరిధిలోని సుల్తా న్పూర్ గ్రామం మీదుగా పరిగి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదభరితంగా గోతులు ఏర్పడ్డాయి. రాత్రి సమయాలలో నడిచే అక్రమంగా మట్టిని తరలించే అధిక లోడ్‌టిప్పర్లతోఅతివేగంగా వెళ్లడంతో రోడ్డుగుంతలమయంగా ప్రమాదక రంగామారిందని పలువురు వాహనాదారులు వాపోతున్నారు. నిత్యం వంద లాది వాహనాల రాకపోకలు ఈ దారిలో తిరుగుతుంటాయి. రోడ్డు గుంతల మయంగా ఉండడంతో రాత్రి సమయాలలో ప్రమాదాలు జరిగితే గుంతల్లో పడితేప్రాణాలు పోయే అవకాశం ఉందని వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఆ గుంతలను గమనించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని కొంత కాలం ఎవరు పట్టించుకోకుండా అలాగే వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద కరంగా ఉన్నగుంతలకు ప్యాచ్ వర్కులు చేసి ప్రమాదాలు జరగకుండాచర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

పట్టణంలో సమస్యలు తీర్చాలని కాంగ్రెస్ వినతి

ఘటకేసర్,మార్చి 11, ప్రభాతవార్త: ఘటకేసర్ మున్సిపల్ పరిధిలో నెలకొన న్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి సమస్యలను తెలియజేసి వినతిపత్రం ఇచ్చారు. గత కొని రోజులుగా మిషన్‌భగీరథ నీటి సరఫరా తక్కువగా ఉందని, పట్టణ ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలోని పలు చోట్ల ఉన్న బోర్లకు మరమ్మత్తులు చేయించాలని బోర్ లేని చోట్ల కొత్త బోర్డు వేయించి నీటి సమస్యను తీర్చాలని కోరారు. పలు వార్డుల్లో పారిశుద్య పనులు సరిగ్గా లేక ఎక్కడి చెత్త అక్కడే ఉండటంతో దుర్వాసన వస్తుందని చెత్తను శుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం సమయంలో దోమలు బెడద తీవ్రంగా ఉండటం కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని ఫాగింగ్ చేయించి ప్రజలకుసమస్యలులేకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు కమీషనర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులుముల్లి జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ మెడబొయిన వెంకటేశ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల చిత్తారియాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి పాల్గొన్నారు.

63వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

శంకర్‌పల్లి, మార్చి 11, ప్రభాతవార్త: గిరిజనుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 63వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు దీక్షలో కూర్చుని మాట్లాడారు. గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూమిని బడా పారిశ్రామికవేత్తలు ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 63 రోజులుగా ఆందోళన చేస్తుంటే పాలకులకు పట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

హస్తినలో అక్నాపూర్ కళాకారుల పద్యనాటక ప్రదర్శన

ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న యామిని పాత్ర పోషకుడు హనుమంతు

నవాబుపేట మార్చి 11,ప్రభాతవార్త : సరస్వతి కాటాక్షానికీ కళామతల్లీ కరుణకు ప్రీతిపాత్రులైనా అక్నాపూర్ గ్రామానికి చెందిన విద్యావంతులు, కళాకారులు దేశరాజధాని హస్తినాలో,రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ఇటీవల అజరామరం అనే తెలుగు చారిత్రాత్మక పద్యనాటక ప్రదర్శననిచ్చి అటుడిల్లీ కళాభిమానుల, ఇటు రాష్ట్ర కళాభిమానులచేత ఔరా అనిపించున్న మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన కళాకారుల ప్రదర్శణ ఆదర్శప్రాయంగా నిలిచింది. నేటి యువతకు స్ఫూర్తిగా తెలుగుభాష ఔనత్యానికి ప్రతీకగా వారు వేనోళ్ళ కిర్తింపబడటం మండలానికే గర్వకారణంగా ప్రణమిల్లింది. గ్రామానికి చెందిన వారు పద్యనాటకంలో పూర్తిస్థాయి పాత్రదారులు పోషించడం విశేషం. ఈ నాటకంలో తెలగన రచించిన కావ్యాన్ని అంకితం తీసుకునే అమీన్‌ఉల్‌ముల్క్ ప్రధాన పాత్రను కవి రచయిత పీరంచెర్వు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న తలారి ఆశీర్వాదం పోషించి తన శ్రావ్యమైన కంఠంతో తెలుగువెలుగులోలికించే విధంగాతెలుగు పద్యాలను వల్లించి భాషాభిమానుల హృదయాలను గెలిచారు.చక్కటి అభినయంతోపాటు కంచుకంఠంతో అలవోకగా తనదైనా శైలిలో పద్యాలు ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని సాటి కళాకారులు తెలిపారు. తెలుగు పాండిత్యంపై ఎనలేని మక్కువకలిగిన ఆశీర్వాదం యవ్వనం నుండే తన ప్రతిభను కనబరుస్తూ కళాకారుడైనా తన తండ్రివారసత్వాన్ని పునికిపుచ్చుకుని విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే తనలోని కళాకారున్ని ఎప్పటికప్పుడు పదును పెడుతూ రాణిస్తున్నారు. నాటకంలోని ఇతివృత్తం తెలంగాణలోని ప్రాంతమైన నాటి పొట్లచెరువు నేటి పఠాన్‌చెరువు ప్రాంత నివాసి పొన్నగంటి తెలగన నిజాం రాజు ఇబ్రహీంకుతూబ్‌షాహి కాలంలో అచ్చ తెనుగు కావ్యమైనటువంటి యయాతి చరిత్రరాసి సెనాని అయినా అమీన్‌ఖాన్‌కు అంకితం ఇవ్వడం, కవికి సత్కారంతోపాటు తాను వలచిన వనితనిచ్చి వివాహం జరిపించడం అనే అంశాన్ని ఎంచుకుని తెలగన యొక్క జీవితానికి కొన్ని కల్పితాలను మేళవించి నాటకాన్ని నవరసభరితంగా రచించిన అభినవ దాశరథి బిరుదాంకితులు దోరవేటి చెన్నయ్య తెరకెక్కించారు లాలిత్యమైన రాగాలను ఎంచుకుని భావానుకూలమైన రాగాలను పమకూర్చి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. మల్కనెల్లి లాల్‌రెడ్డి కొన్ని జోడింపులు జోడించి సంగీతానికి మరిన్ని చెరుగులు దిద్దారు. కీబోర్డును శంకర్ వాహించారు. ఈ నాటకం ఖండాంతరాలు దాటి త్వరలో మలేషియా సింపూర్‌లలో కూడా ప్రదర్శనకు సిద్ధమవుతున్నట్లు దోరవేటితెలిపారనికళాకారులు చెప్పారు.అయితే మండలంలోని అక్నాపూర్ ఖ్యాతిని ఖండాంతరాలు దాటిస్తున్న కళాకారులను గ్రామస్తులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు. కళామతల్లి నిలయంగా గ్రామం విరాజిల్లాని ఆకాంక్షిస్తున్నారు.

జాగృతితో బలమైన శక్తిగా మహిళలు

గణేశ్ సారథ్యంలో కవితను కలుసుకున్న గుర్రంగుట్ట మహిళలు

ఆమనగల్లు, మార్చ్11, ప్రభాతవార్త: సామాజిక,రాజకీయరంగాలలో మహిళలను బలమైన శక్తితో తీర్చిదిద్దేందుకు తెలంగాణ జాగృతి నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ జాగృతి అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన 6వవార్డు గుర్రంగుట్ట, ఇతర కాలనీలకు చెందిన మహిళలు మంగళవారం కల్వకుంట్ల కవితను స్థానిక బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకుడు దేరంగుల గణేశ్‌తో సారథ్యంలో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈమేరకు తెలంగాణ జాగృతిలో సభ్యత్వం స్వీకరించారు. ఈమేరకు కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి పాత్రను వివరించినట్లు గణేశ్ తెలిపారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు తెలంగాణ జాగృతి మహిళలకు వెన్నంటి ఉందని తెలిపినట్లు ఆయన వివరించారు.

మహిళా స్ఫూర్తి అవార్డు అందుకున్న వెంకటమ్మ

అవార్డు అందుకుంటున్న గాయని వెంకటమ్మ ,గాయని యశోదలు

యాచారంమార్చి11,ప్రభాతవార్త: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్‌ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన మహిళా స్ఫూర్తి అవార్డు గ్రహీత ల కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జానపద గాయని దార వెంకటమ్మ అవార్డు అందుకున్నారు జానపద కళా రంగంలో చేస్తున్న విశిష్టమైన సేవలు గుర్తించి గ్రీన్ ఇండియన్ సొసైటీ చైర్మన్ జ్యోతి రెడ్డి గారు అవార్డు అందజేశారు ఈ సందర్భంగా జ్యోతిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిమహిళాప్రతిఇంటిని పచ్చదనంగా మార్చాలని ప్లాస్టిక్ ని నివారించాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరు కృషిచేయాలని మొక్కలు నాటి గ్రీనరీని కాపాడుకుంటూ ప్రకృతి ని రక్షించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో గుత్తా జ్యోస్నా డాక్టర్ ద్రాక్షయని విజయలక్ష్మి గారు విభిన్న రంగాల్లో నిష్ణాతులైన మహిళలు పాల్గొన్నారు అవార్డు అందుకున్న సందర్భంగా దార వెంకటమ్మను గ్రామస్తులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు ఈ అవార్డు తనకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని పాటతో సమాజ చైతన్యానికి కృషి చేస్తానని తెలిపారు.

మరో అవార్డు అందుకున్న గాయని యశోద

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియన్ సొసైటీ వారిచే ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన మహిళా స్ఫూర్తి అవార్డు గ్రహీత ల కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జానపద గాయని కొప్పు యశోద అవార్డు అందుకున్నారు జానపద కళా రంగంలో చేస్తున్న విశిష్టమైన సేవలు గుర్తించి గ్రీన్ ఇండియన్ సొసైటీ చైర్మన్ జ్యోతి రెడ్డి గారు అవార్డు అందజేశారు ఈ సందర్భంగా జ్యోతిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి మహిళా ప్రతి ఇంటిని పచ్చదనంగా మార్చాలని ప్లాస్టిక్ ని నివారించాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మొక్కలు నాటి గ్రీనరీని కాపాడుకుంటూ ప్రకృతిని రక్షించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో గుత్తా జ్యోస్నా గారు డాక్టర్ ద్రాక్షయని గారు విజయలక్ష్మి విభిన్న రంగాల్లో నిష్ణాతులైన మహిళలు పాల్గొన్నారు అవార్డు అందుకున్న సందర్భంగా కొప్పు యశోదను గ్రామస్తులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు తనకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని పాటతో సమాజ చైతన్యానికి కృషి చేస్తానని తెలిపారు.

హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం

మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కడ్తాల్,మార్చి 11, ప్రభాత వార్త : రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాల వల్ల రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కడ్తాల్, యాచారం, మంచాల, ఆమనగల్లు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం లలోని రెవెన్యూ గ్రామాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కొరకు కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుందని ఆయన అన్నారు. . కానీ ప్రస్తుతం ఆ నాలుగు మండలాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, వినతి పత్రాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను మైసిగండిలో స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈసమస్య పైన ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలని సూచించారు.ఒకవేళ తమ డిమాండ్ నెరవేరకపోతే ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి యాదయ్య తులసి రామ్ నాయక్ శ్వేతాబునాథ్ హరిచంద్ నాయక్ లోకేష్ నాయక్ భారతమ్మ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసిలు సువాలి పంతు సరితా పంతు ప్రియా రమేష్ సాయిలు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రైతు సమితి అధ్యక

చించల్‌పేటలో ఘనంగా ఆలయ వార్షికోత్సవం

-పూజలుచేసిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య

గ్రామదేవత ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, మార్చి 11, ప్రభాతవార్త:

చేవెళ్ళ ఎమ్మల్యే స్వగ్రామం చించల్‌పేటలో ఊరడమ్మ గ్రామదేవత ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఊరడమ్మ ఆశీర్వాదాలు గ్రామంపై మెండుగా ఉండాలని, ప్రజలందరు సుభిక్షంగా జీవించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలను అలవరుచుకోవాలని తద్వారా ముక్తి,విముక్తి లభిస్తాయని అన్నారు. గ్రామదేవతల ఆశీసులు ఉన్నప్పుడే గ్రామాల్లో పాడి పశువులు సుభిక్షంగా ఉంటాయని చెప్పారు. ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఆయన హితవు పలికారు. గ్రామస్థుల పూజలు ఫలించి ఆయురారోగ్యాలతో తులతూగాలని అందుకు ఊరడమ్మ తల్లి మెండైన దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వార్షికోత్సవంలో మహిళా భక్తులు గ్రామదేవతకు బోనాలను సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి,నాయకులు రాంరెడ్డి, చిట్టి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకులాల కోసం నిధుల కేటాయింపుపట్ల హర్షం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో జితేందర్‌రెడ్డి

షాద్‌నగర్, మార్చి 11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి రూ.200కోట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ యువ నాయకుడు జితేందర్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. విద్యతోనే సామాజిక మార్పు జరుగుతుందని, నేటి బాలలే రేపటి పౌరులని, నియోజకవర్గంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలనే సంకల్పంతో సొంత ఖర్చులతో, దాతల సహకారంతో షాద్‌నగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తుండడం గొప్ప విషయమని, నియోజకవర్గ విద్యార్థుల తరుఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

మేడ్చల్ మహిళకు నాలుగు బంగారుపతకాలు

పతకాలను అందుకుంటున్న దివ్య

మేడ్చల్, మార్చి 11, ప్రభాతవార్త:

ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కుకింగ్ పోటీలో మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన మహిళ విజేతగానిలిచి బంగారుపతకాలను సాధించింది. మేడ్చల్ మున్సిపల్ గిర్మాపూర్‌గ్రామానికి చెదిన ఎంఎస్ దివ్యసారిక బేకరీ చెఫ్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 4నుండి 8వ తేదీవరకు ఢిల్లీలో జరిగిన 17వ ఎడిషన్ ఇండియన్ క్యులినరీ ఆర్ట్ ఛాలెంజ్ పోటీలో జరిగాయి. సుమారు 800లకుపైగా అంతర్జాతీయ చెఫ్‌లుపాల్గొన్న ఈపోటీల్లో దివ్య పాల్గొన్నారు. లైవ్ డిస్‌ప్లేల నుండి లైవ్ ప్రెజెంటేషన్‌లు, లైవ్ కుకింగ్ వరకు దాదాపు 18 విభిన్నవిభాగాల్లో ఈపోటీ జరిగింది. ఇందులో అత్యంత ప్రతిభ కనబర్చిన దివ్య 4బంగారుపతకాలు, 2కాంస్యపతకాలను సాధించారు. దీంతో మేడ్చల్‌కు చెందిన ఈపతకాలను సాధించడంతో స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

రహదారిపై ప్రమాదకరంగా గోతులు

రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలు

పరిగి రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

పరిగి మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామం మీదుగా పరిగి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదభరితంగా గోతులు ఏర్పడ్డాయి. రాత్రి సమయాలలో నడిచే అక్రమంగా మట్టిని తరలించే అధిక లోడ్ టిప్పర్లతో అతివేగంగా వెళ్లడంతో రోడ్డు గుంతలమయంగా ప్రమాదకరంగా మారిందని పలువురు వాహనాదారులు వాపోతున్నారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలు ఈ దారిలో తిరుగుతుంటాయి. రోడ్డు గుంతల మయంగా ఉండడంతో రాత్రి సమయాలలో ప్రమాదాలు జరిగితే గుంతల్లో పడితే ప్రాణాలు పోయే అవకాశం ఉందని వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఆ గుంతలను గమనించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని కొంత కాలం ఎవరు పట్టించుకోకుండా అలాగే వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద కరంగా ఉన్న గుంతలకు ప్యాచ్ వర్కులు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ఐసిఎఫ్‌ఏఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవ వేడుకలు

శంకర్‌పల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మండలంలోని ఐబిఎస్ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈసందర్భంగా ఐఎఫ్ హెచ్‌ఇవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్ఎస్ గణేష్ సెషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహిళాసాధికారతను ప్రోత్సహించడం, ఐఎఫ్‌హెచ్‌ఇ ప్రపంచవ్యాప్తంగా స్త్రీలకు సమానహక్కులతో కూడిన పని వాతావరణాన్ని బలోపేతం చేయడానికి చేపట్టబడిందన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో డా.విజయలక్ష్మి (రిజిస్ట్రార్) సమన్వయకర్తగా, ఎన్.శోభారాణి యస్సి (ఐసీఎఫ్‌ఏఐ గ్రూప్ అధ్యక్షురాలు) ఉమా చిగురుపాటి (గుర్తింపుపొందిన వ్యాపారవేత్త) ఎం.బాలలత (సీఎస్‌బిఐఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు) ప్రొఫెసర్, డాక్టర్ వి. పద్మావతి, డాక్టర్ జయంతిరెడ్డి, డాక్టర్ వి.మధుపమ, డాక్టర్ ఆశా, డాక్టర్ జి.కె.శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంచర్‌లోని క్లబ్ హౌజ్ స్థలం కబ్జా

లొసుగుల ఆసరాతో అన్యాక్రాంతానికి ప్రయత్నాలు అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థుల ఆరోపణ

మేడ్చల్, మార్చి 11, ప్రభాతవార్త:

మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలోని హ్యాపీహోం వెంచర్‌లోగల క్లబ్‌హౌజ్‌స్థలాన్ని కబ్జాకు గురిచేస్తున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యాడని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సోమారం గ్రామంలో 20సంవత్సరాలక్రితం హ్యాపీ హోంసంస్థ ఆధ్వర్యంలో నేచర్‌సిటీ పేరుతో 100 ఎకరాలపై విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటుచేసి ప్లాట్లను విక్రయించారు. ఆసమయంలో ప్లాట్లమధ్య సుమారు ఎకరంన్నరస్థలంలో నేచర్‌క్లబ్‌పేరుతో క్లబ్‌హౌజ్‌ను ఏర్పాటుచేశారు. ఆస్థలంలో అప్పట్లో ఆంపీ థియేటర్, పార్కు ఏర్పాటుచేసి అందంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా అక్కడ కస్టమర్ల కోసం టీ స్టాల్, ఇతరగదులతో కట్టడాలు కూడా నిర్మించారు. లే అవుట్ ప్లాన్‌లో నేచర్‌క్లబ్‌కుస్థలాన్ని వదిలివేసినట్లు మార్కింగ్‌చేసి చూపించారు. కాని ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకి గాని, హెచ్‌ఎండీఏకి గాని మార్టిగేజ్ చేయకుండా వెంచర్ నిర్వాహకుల వద్ద వారి పేరుతోనే ఉంచుకున్నారు. సుమారు 20 ఏళ్ల వరకు ఆక్లబ్‌హౌజ్‌ను పట్టించుకోక అక్కడ ఉన్న కట్టడాలను సంవత్సరకాలం క్రితం తొలగించి, ప్రస్తుతం రెండురోజులుగా అక్కడ ఉన్న ఆంపీ థియేటర్ పూడ్చివేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

సోమారం గ్రామంలోని హ్యాపీహోం వెంచర్‌లోగల నేచర్‌క్లబ్‌లో పూడ్చివేస్తున్న ఆంపీ థియేటర్

గతంలో ఈక్లబ్‌హౌజ్ విషయమై ప్లాట్ల యజమానులు ప్రశ్నిస్తే వారిని కొందరు వ్యక్తులు బెదిరించిన ఆరోపణలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. వెంచర్ ఏర్పాటుచేసిన సమయంలో ప్లాట్ల క్రయ విక్రయాలు చేపట్టిన బాలకృష్ణారెడ్డి పేరుతో ఉన్న ఈక్లబ్‌హౌజ్‌స్థలాన్ని విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఉన్నతాధికారులు పట్టించుకుని ఆస్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. కాగా ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌ను వివరణ కోరగా ఇది తమదృష్టికి రాలేదని, వివరాలు తెలుసుకుంటానని తెలిపారు.

విచ్చలవిడిగా పార్కింగ్‌లు

వైన్స్ షాపు ముందు అడ్డగోలుగా నిలిపిన వాహనాలు

ధారూరు, మార్చి 11, ప్రభాతవార్త:

వైన్‌షాప్‌లవద్ద అడ్డగోలు పార్కింగ్‌లతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.మండలకేంద్రంలోని ఎస్‌బిఐబ్యాంకు పక్కన వైన్‌షాప్‌వద్ద సరైన విధంగా పార్కింగ్ లేకపోవడంతో దుకాణానికి వచ్చే వ్యక్తులు అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారు. దీన్ని సరిచేయాల్సిన వైన్‌షాప్ దుకాణదారులు సైతం ఏమీపట్టనట్లుగా వ్యవహరిస్తుండంతో రోడ్లపై వాహనాలుపెడుతున్నారు. దీంతో రోడ్లవెంట వెళ్లేప్రజలు, వాహనదారులు మరిన్ని ఇబ్బందులుపాలవుతున్నారు. దీనికితోడుగా లారీలుసైతం రోడ్డుపైనే పార్కింగ్‌చేసి మద్యంషాపులోకి డ్రైవర్లు వెళ్తున్నారు. తాగినమైకంలో డ్రైవర్లు లారీలను నడపడంవలన ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఈప్రాంతంలో ఇలా అడ్డదిడ్డంగా వాహనాలునిలవడం, మత్తులో వాహనాలు నడపడం మంచిదికాదని చెప్పుకొస్తున్నారు. ఇలా వైన్స్ ఎదుట ఇంతతతంగం జరుగుతున్నా.. సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే ఈవిషయంలో చర్యలు చేపట్టి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎఎంసి చైర్మన్

గ్రంథాలయభవన నిర్మాణపనులను పరిశీలించిన జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, తదితరులు

శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త:

మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా గ్రంథాలయసంస్థనిధులతో అలియాబాద్‌గ్రామంలో నిర్మిస్తున్న గ్రంథాలయభవన నిర్మాణపనులను మేడ్చల్‌జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. మంగళవారం సాయంత్రం శామీర్‌పేటమండలంలోని అలియాబాద్‌గ్రామంలో నిర్మాణంలోని గ్రంథాలయ భవన నిర్మాణపనులను మేడ్చల్ ఎఎంసిచైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అలియాబాద్‌గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయభవన నిర్మాణపనులను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి చేయూత నిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్రగ్రంథాలయసంస్థ చైర్మన్ రియాజ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ల సహకారంతో జిల్లాలోని మరిన్నిగ్రంథాలయాల ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్‌నాయకులు బండి రాంరెడ్డి, రాము, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధ మహిళను ఆదరించిన కవితా రెడ్డి

నర్సాపూర్, మార్చి 11. ప్రభాతవార్త: పట్టణంలో కొన్నిరోజులనుండి మతి స్థిమితంలేకుండా తిరుగుతున్న బుజ్జి అనే వృద్ధమహిళను బిజెపిమహిళామోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కవితారెడ్డి అక్కునచేర్చుకొని ఆదరించారు. కట్టుకోవడానికి బట్టలు, కప్పుకోవడానికి బెడ్‌షీట్లులేక దుర్భరజీవితాన్ని బుజ్జి అనుభవిస్తున్నారు. కవితారెడ్డి ఆమహిళను ఆశ్రమంలోచేర్పిస్తానని అన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యేకి వినతిపత్రం

ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన శామీర్‌పేట పెద్దచెరువు ఆలయకమిటీ చైర్మన్, సభ్యులు, నాయకులు

శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త:

శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ ఆలయప్రాంగణంలో సిసిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు ఇవ్వాలని ఆచెరువు అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, పలువురుసభ్యులు, నాయకులుకలిసి మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం శామీర్‌పేట మండలకేంద్రంనుంచి మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంకు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవలనే శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికమిటీకి నూతనచైర్మన్, పాలకవర్గంను ఎన్నుకోవటం జరిగింది. ఈసందర్భంగ నూతనచైర్మన్‌ను,పాలకవర్గం సభ్యులను ఎమ్మెల్యే మల్లారెడ్డి సన్మానించి అభినందించారు. కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని, ఆలయప్రాంగణంలో సిసిరోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. దీనికి ఆయన సానుకూలంగ స్పందించినట్లు చైర్మన్ మహేందర్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు దాసరి బాబు,వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్,డైరక్టర్ వి. భూమిరెడ్డి,నాయకులు వంగ వెంకట్‌రెడ్డి,పవన్ పలువురు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లు

బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మండలాధ్యక్షులు కొరివి కృష్ణను, పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్‌చేసిన దృశ్యం

శామీర్‌పేట, మార్చి 11, ప్రభాతవార్త:

కుత్బుల్లాపూర్‌లోని గాంధీనగర్ ఆలయంలో జరిగిన చోరీకేసులో దొంగలను పట్టుకోవాలని బిజెపినాయకులు ధర్నా చేస్తారన్న సమాచారంతో శామీర్‌పేట పోలీసులు ముందస్తుగానే బిజెపి నాయకులను అరెస్టుచేశారు. మంగళవారం ఉదయం శామీర్‌పేటమండలం, మూడుచింతలపల్లిమండలంకు చెందిన బిజెపి నాయకులను శామీర్‌పేట పోలీసులు ముందస్తుగా బిజెపి నాయకులను అరెస్ట్ చేశారు. అయితే కుత్బుల్లాపూర్‌లోని గాంధీనగర్ ఆలయంలో చోరీజరిగినట్లు దొంగతనంచేసిన దొంగలను పట్టుకోవాలని డిమాండ్‌చేస్తూ బిజెపి నాయకులు ధర్నా చేస్తారన్న సమాచారంతో ముందస్తుగా శామీర్‌పేట పిఎస్‌కు బిజెపి నాయకులను ఎస్‌ఐలు, సిబ్బంది తరలించి అరెస్టుచేశారు. అరెస్ట్ అయిన వారిలో మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్ కుమార్, మండల బిజెపినాయకులు డి.మైసయ్య, ఎన్.రవీందర్‌గౌడ్, డి. పవన్‌గౌడ్,బి.శివ,శ్రీకాంత్‌రెడ్డి,కుమార్,శరత్‌కుమార్,పలువురు ఉన్నారు.

ఖేడ్ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

నారాయణఖేడ్, మార్చి 11, ప్రభాతవార్త: పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఫుడ్‌ఫెస్టివల్‌ను ఘనంగానిర్వహించారు. ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగాపాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆనందంగొల్పే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల మధ్య ఐక్యత, సమన్వయం ఏర్పడుతుందని గుర్తుచేశారు.

మాదిగలకు ఇచ్చిన హామీని సిఎం నిలబెట్టుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మమాదిగ

రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్, మార్చి 11, ప్రభాతవార్త:

అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మమాదిగ డిమాండ్‌చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతనే గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 ఉద్యోగఫలితాలు, నియామకాలు చేపట్టాలనే డిమాండ్‌తో ఎంపిడివో కార్యాలయంముందు చేపట్టిన రిలేదీక్షలు మంగళవారంతో రెండవరోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా నరసింహ్మమాదిగ మాట్లాడుతూ గ్రూప్‌ఫలితాలు విడుదలచేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వవైఖరిని ఆయన ఖండించారు. వర్గీకరణవిషయంలో సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును ఒకవైపు స్వాగతిస్తూనే వర్గీకరణ, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపడతామని, పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సులు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి, డాక్టర్ షమీం అక్తర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ వేసి రిపోర్టు తెచ్చుకొని వర్గీకరణచట్టాన్ని అమలుచేయకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదలచేయడమంటే రాష్ట్రంలో మాదిగలను లేకుండాచేసే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి రాజకీయసమాధి కట్టే బాధ్యత మాదిగలదని హెచ్చరించారు. రాబోయేరోజుల్లో రేవంత్‌రెడ్డిని రాజకీయ శత్రువుగా మార్చుకొని యుద్ధంచేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చెన్నగళ్ల శ్రావణ్‌కుమార్‌మాదిగ, ఎంఎస్సీ నాయకుడు నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఎర్రనోళ్ల సురేష్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ తాలుకానాయకుడు బొబ్బిలి పాండుమాదిగ, ఎమ్మార్పీఎస్ తాలుకా నాయకుడు జాంగారి రమేష్‌మాదిగ, నర్కుంట మహేందర్‌మాదిగ, ఎన్కెపల్లి సుదర్శన్‌మాదిగ, సంగెం శ్రీనివాస్‌మాదిగ, సురేష్‌మాదిగ పాల్గొన్నారు.

పరిశోధనలతోనే ప్రగతి ఫలాలు

షాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:

మానవుడు చేసే పరిశోధనలతోనే ప్రగతి ఫలాలు సాధ్యమని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలపరిధిలోని సర్దార్‌నగర్ ఉన్నతపాఠశాలలో ఆకృతిప్రాజెక్టు ఆధ్వర్యంలో షాబాద్‌మండలం నుండి తాళ్లపల్లి, షాబాద్ బాలికల, సర్దార్‌నగర్ ఉన్నతపాఠశాలలు, మొయినాబాద్ మండలం నుండి బాకారం, పెద్దమంగళారం, కేతిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలల విద్యార్థులు తయారుచేసిన రోబోటిక్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. వైజ్ఞానిక ప్రదర్శనతోనే విద్యార్థుల మేధస్సు పెంపొందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాజెక్టు ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో మహిళలే కీలకం

-షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత

మున్సిపల్ మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, మార్చి 11, ప్రభాతవార్త:

నేటిసమాజంలో అన్నిరంగాల్లో మహిళలు అత్యంతకీలకమని షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలు, మెప్మా సభ్యులకు మున్సిపల్ కమిషనర్ తదితర సిబ్బందికి ఘనంగా సన్మానాలు చేశారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారుపేర్కొన్నారు.మహిళలు ఆర్థికపరిపుష్టిసాధిస్తేనే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధిచెందుతుందని ఆమె ఆకాంక్షించారు. మహిళలు నేడు అన్నిరంగాల్లో రాణిస్తుండడం విశేషమని, ఏకార్యక్రమాలు చేపట్టినా ఎంతో అంకితభావంతో సంపూర్ణంగా పనులు పూర్తి చేయగల సామర్థ్యం మహిళలదని ఆమెవివరించారు. మహిళాదినోత్సవంసందర్భంగా మహిళలను సత్కరించుకోవడం ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవంగా భావిస్తామని ఆమె పేర్కొన్నారు.

ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణచట్టం అమలు తర్వాతే నియామకాలు చేపట్టాలి

నిరసన దీక్ష చేస్తున్న మహాజన్ సోషలిస్టు పార్టీ నాయకులు

వికారాబాద్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, ఉద్యోగఫలితాలు, నియామకాలు చేపట్టాలని మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్‌మాదిగ డిమాండ్‌చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆనంద్‌మాదిగ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నిర్లక్ష్యపూరితంగా, కుట్రపూరితంగా, మాదిగలకు అన్యాయం చేసేవిధంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. తక్షణమే ఎమ్మార్పీఎస్ డిమాండ్‌ను పరిష్కరించకపోతే భారీమూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కాంగ్రెస్‌ప్రభుత్వం పూర్తిచేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఎమ్మెస్పీ నాయకులు స్వామిదాస్ మాదిగ, దప్పు మహేందర్‌మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి ఉద్దాల జైపాల్‌మాదిగ, దారూర్ మండల ఇన్చార్జి రాజుమాదిగ, యాలాల్ మండల అధ్యక్షులు సూర్యప్రకాష్‌మాదిగ, తాండూర్‌మండలం అధ్యక్షులు జగదీష్‌మాదిగ, మహిళానాయకులు పుష్పలత పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సీట్లకేటాయింపులో అన్నివర్గాలకు సమన్యాయం

-కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు అవుటి శేఖర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు అవుటి శేఖర్

దుద్యాల్, మార్చి 11, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపు అని దుద్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అవుటి శేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ అన్నివర్గాలకు, మతాలకు పుట్టినిల్లు అని అన్నారు. కుల,మత,వర్గ అనేభేదం లేకుండా నామినేటెడ్‌పోస్టులు, ఇతరసీట్లు సమన్యాయంగా కేటాయించింది ఒక కాంగ్రెస్‌పార్టీనే అని అన్నారు. ఇటీవలే ప్రకటించిన ఎమ్మెల్సీ సీట్లకేటాయింపు అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు అని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ సామాజికవర్గాలకు మూడు ఎమ్మెల్సీ సీట్లుకేటాయించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్నివర్గాలకు సమన్యాయంచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలం రాష్ట్రంలోనే వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.రోడ్లు, కంపెనీలు, గ్రామాల్లో సిసిరోడ్లనిర్మాణం వంటి అనేక అభివృద్ధికార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయని తెలిపారు. మరో ఏడాదితర్వాత దుద్యాలమండలం రాష్ట్రంలోనే ఉత్తమ మండలంగా అభివృద్ధిచెందే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లస్కయ్య పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

రామచంద్రాపురం, మార్చి 11, ప్రభాతవార్త: విద్యుత్ సమస్యలు ఉత్పన్నంకాకుండా ఉండేందుకు ఎమ్మెల్